క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం గ్రామపరిధిలో గల 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం సాయంత్రం మూడు గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. వేసవిలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం జరగకుండా సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు, అందుకు వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీగా ఎంపికైన శంకర్‌నాయక్‌కు సన్మానం


ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గిరిజన నాయకులు

మఠంపల్లి : రాష్ట్ర శాసనమండలికి నూతనంగా ఎమ్మెల్సీగా ఎంపికైన శంకర్‌నాయక్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు ఆదివారం మిర్యాలగూడలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, డీసీసీ ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ధరావత్ నవీన్‌నాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి బానోతు భాస్కర్‌నాయక్, సేవాలాల్ కన్వీనర్ తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతి బాధాకరం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

చిలుకూరు : మండల కేంద్రానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు, కాంగ్రెస్ నాయకుడు కొడారు లక్ష్మయ్య మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆదివారం గ్రామంలో లక్ష్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడారు. లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పింద్రాతి హనుమంతరావు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరక్టర్ కొండా సైదులు, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

చిలుకూరు : మండల కేంద్రం నుంచి దూదియాతండా వెళ్లే రహదారిలో బీటీరోడ్డు రెన్యూవల్ చేయాలని ఆయా గ్రామాల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే పద్మావతికి వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన ఎ మ్మెల్యే బీటీరోడ్డు రెన్యూవల్ చేయడంతో పాటు త్వరలో డబుల్‌రోడ్డుకు నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యే ఫైర్..

మండల కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష నాయకులు చేసే విమర్శలకు తిరిగి కౌంటర్లు ఇవ్వడంలో విఫలం అవుతున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. నటించే నాయకుల కంటే పనిచేసే నాయకులకే ఇక నుంచి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు.

గోపయ్యకు ఉగాది పురస్కారం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ జర్నలిస్టు, వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య ఉగాది పురస్కారం అందుకున్నారు. కొంతకాలంగా ఆయన ప్రకృతి వ్యవసాయంపై చేపట్టిన రైతు కార్యక్రమాలను గుర్తించి ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గుండెప్పాడులో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కోదాడరూరల్ : ఆటోను కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పట్టణ పరిధిలోని హైదరాబాద్ విజయవాడ రహదారిపై కొమరబండ వైజంక్షన్ వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమరబండ శివారులోని శ్రీ కృష్ణ హోమ్స్‌లో నివాసం ఉండే హుస్సేన్ ఆటో నడుపుకుంటూ జీవన సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే ఈరోజు ఒక్క పొద్దులు ముగించుకొని హుస్సేన్ తన ముగ్గురు మనమరాళ్లతో కలిసి ఇంటికి వెళ్తున్న క్రమంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న ఓ కారు ఢీకొడంతో హుస్సేన్‌తో పాటు తన మనవరాలు షేక్.అస్సాన్‌కి తీవ్రగాయాలయ్యాయి. విగతా ఇద్దరి స్వల్ప గాయాలయ్యాయి. హుస్సేన్, అస్సాన్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించరూ..!

- బక్కమంతులగూడెం గ్రామానికి 10ఏళ్ల క్రితం నిలిచిన సర్వీసు
- ఆటో సౌకర్యం కూడా లేక గ్రామస్తుల ఇబ్బందులు
- సమస్య పరిష్కరించాలని వేడుకోలు


బక్కమంతులగూడెం నుంచి ఎర్రగట్టు వెళ్లే బీటీరోడ్డు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామానికి కోదాడ డిపో నుంచి హుజూర్‌నగర్ మీదుగా వచ్చే ఆర్టీసీ బస్సు నిలిచిపోయి 10సంవత్సరాలకు పైగానే అయింది. నేటికీ ఆర్టీసీ బస్సును పునరుద్ధరించకపోవడంతో గ్రామస్తులు ప్రయాణాలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బక్కమంతులగూడెం నుంచి మట్టపల్లి– హుజూర్‌నగర్ ప్రధాన రహదారికి బీటీ రోడ్డు నిర్మించారు. గ్రామానికి ఎర్రగట్టు నుంచి ఒకరోడ్డు, త్రివేణి నగర్ నుంచి మరో బీటీరోడ్డును సౌకర్యం ఉంది. రోడ్డు సౌకర్యం మెరుగ్గా ఉన్నా ఆర్టీసీ అధికారులు బస్సులను నడిపించకపోవడంతో గ్రామానికి చెందిన మహిళలు, వృద్ధులు, పిల్లలు ప్రధాన రహదారిపైకి చేరుకోవడానికి అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో గ్రామానికి చేరుకోవాలంటే నానాయాతనలు పడుతున్నామని వాపోతున్నారు. గతంలో హుజూర్‌నగర్ నుంచి ఎర్రగట్టు మీదుగా బక్కమంతులగూడెం వచ్చిన బస్సు తిరుగు ప్రయాణంలో త్రివేణినగర్ మీదుగా మఠంపల్లికి అటు నుంచి పుణ్యక్షేత్రమైన మట్టపల్లి వరకు వెళ్లేది. గడిచిన 10ఏళ్లుగా ఎన్నోసార్లు స్థానిక నాయకులు, ప్రజలు ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. గ్రామానికి నూతన బీటీరోడ్డు సౌకర్యం ఉన్నందున ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామం నుంచి హుజూర్‌నగర్‌కు, అదేవిధంగా మఠంపల్లికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



మాగ్రామానికి 10ఏళ్లుగా నిలిపివేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును కోదాడ డిపో అధికారులు ఇప్పటికైనా పునరుద్ధరించాలి. పట్టణానికిగానీ, అదే విధంగా మండల కేంద్రానికి చేరుకోవాలంటే కనీసం ఆటోలు కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. వెంటనే బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి.
– బోగాల విజయసింహారెడ్డి, బక్కమంతులగూడెం

అధికారులు స్పందించడం లేదు



ఆర్టీసీ బస్సును నిలిపివేయడంతో గ్రామానికి రాత్రి సమయాలలో చేరుకోవడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలి.
– కారింగుల గోపి, బక్కమంతులగూడెం

అన్ని మతాలకు ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింల రక్షణ, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హుజూర్‌నగర్‌లో షాదీఖానా నిర్మించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేళ్లచెరువు, రామాపురం, పెద్దవీడు, రఘునాథపాలెం, నేరేడుచర్ల, కోదాడలలో షాదీఖానాలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు తన్నీరు మల్లిఖార్జున్, యరగాని నాగన్న, శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, శివరాంయాదవ్, ముస్లిం పెద్దలు నిజాముద్దీన్, అజీజ్‌పాషా, మజీద్, సైదా మేస్త్రీ, బిక్కన్, ముస్తఫా, యూసఫ్ పాల్గొన్నారు.

వెలిదండలో వైద్యశిబిరం


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న రిటైర్డ్ ఎంఈఓ

గరిడేపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఎంఈఓ పోటు సీతారామయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభాలక్ష్మి వైద్యబృందంతో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేకల నాగేశ్వరరావు, చనగాని సాంబయ్య, కందుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఆదూరి కోటయ్య, పద్మ, రామయ్య, వెంకటేశ్వర్లు, నరసింహారావు, అంజయ్య, పీటర్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిరపతమ్మసుధీర్

నడిగూడెం : గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరపతమ్మసుధీర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కరివిరాలలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోదాడ సంతను శని, ఆదివారాలతో పాటు ప్రతి గురువారం మేకల సంతను కూడా నిర్వహిస్తున్నామని, రైతులు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్.బషీర్, పశు వైద్యాధికారులు రవికుమార్, అఖిలప్రియ, డైరెక్టర్‌లు మల్లు వెంకట్‌రెడ్డి, తమ్మనబోయిన వీరబాబు, చింతకుంట్ల సూర్యం, పోలంపల్లి వెంకటేశ్వర్లు, మార్కెట్ సెక్రటరీ రాహుల్, గుత్రం నీలిమాగాంధీ, నాగేశ్వరరావు, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీను, నర్సిరెడ్డి, నజీర్, నరేందర్, రాములు తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామారావు

గరిడేపల్లి : ప్రతిఒక్కరూ సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామారావు అన్నారు. ఆదివారం మండలంలోని రాయినిగూడెంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం–1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సేవ చేయడం సమాజంలో పౌరులుగా మనందరి బాధ్యత, ఇలాంటి అవకాశాలు విద్యార్థి దశలోనే అలవాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం పలు అంశాలపై అవగాహన కల్పించాలని కొనియాడారు. ఈ శిబిరం ఏడు రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాగమణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.నాగార్జున, ఎస్.బాలరాజు, కళాశాల జువాలజీ అధ్యాపకులు డాక్టర్ నాగేష్, బి.సైదానాయక్, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి కథల పుస్తకాలు పునాదులు


పిల్లల కథల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

కోదాడరూరల్ : పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి కథల పుస్తకాలు పునాదులు వేస్తాయని పట్టణ ప్రముఖ వైద్యుడు జాస్తి సుబ్బారావు, సాహితివేత్త, రిటైర్డ్ అధ్యాపకుడు మంత్రిప్రగడ భరతారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో చందమామ కథ రచయిత బూర్లే నాగేశ్వరరావు రచించిన అపరంజిత పిల్లల కథల పుస్తకాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. బాల సాహిత్య అభివృద్ధికి నాగేశ్వరరావు చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఆయన రచించిన కథలు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో మచ్చ వెంకటనర్సయ్య, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, కోశాధికారి సేకు శ్రీనివాసరావు, వేనేపల్లి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శ్రీదేవి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి


బీజేపీ నాయకులను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి

గరిడేపల్లి : దేశానికి మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి చేసిన సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వాజ్‌పేయిని చూసిన, కలిసిన మండల పరిధిలోని గడ్డిపల్లి మాజీ సర్పంచ్ దివంగత రామినేని ప్రభాకర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామినేని ప్రభాకర్ సతీమణిని, బీజేపీ సీనియర్ మండల నాయకుడు పాలిశెట్టి అంజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడారు. వాజ్‌పేయి జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడని, శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు చిత్తలూరు సోమయ్య, రామినేని కృష్ణయ్య, వినయ్, బాటసారి, జగన్నాథం, శ్రీనివాసు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని అమరవరంలో 2004–2005లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఒకరికొకరూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు రాంరెడ్డి, హుస్సేన్, సాజిద్‌అలీ, శాస్త్రీ, జానీబేగం, నర్సకుమారి, బాలసైదాను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు రాజు, గోపాలకృష్ణ, సంతోష్, ఫిరోజ్‌ఖాన్, నరేష్ పాల్గొన్నారు.

రెండు ఇళ్లలో చోరీ

అనంతగిరి: అనంతగిరి మండలం ఖానాపురంలో ఒకే రోజు రెండు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి బంగారం, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపురం గ్రామానికి చెందిన తొర్రికొండ కృష్ణకుమారి తన కుమారుడితో, అదే గ్రామానికి చెందిన కొంగర గంగ తన కుమార్తెతో పక్కపక్కన ఇళ్లలో నివసిస్తున్నారు. రోజుమాదిరిగానే శనివారం ఉదయం ఆరు గంటలకే వారు మిరప చేనులో కూలీ పనికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి వారి ఇళ్ల తాళాలు పగులగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాల్లో దాచిన నగదు, ఆభరణాలు కనిపించలేదు. కృష్ణకుమారి ఇంట్లో రెండు జతల బంగారు చెవిదిద్దులు, తులం బంగారు ఉంగరం, ఎనిమిది తులాల వెండి పట్టీలు, కొంగర గంగ ఇంట్లో రూ.3వేల నగదు, బంగారు చెవి దిద్దులు, ఏడు తులాల వెండి పట్టీలు చోరీకి గురయ్యాయి. ఆదివారం బాధితులు అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించినట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



కోదాడరూరల్ : భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


హుజూర్‌నగర్ : టూకే రన్‌లో పాల్గొన్న సీపీఎం నాయకులు


మునగాల : సీపీఎం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బుర్రి శ్రీరాములు తదితరులు

కోదాడరూరల్ : విద్యార్థులు, యువత భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో భగత్‌సింగ్ 94వ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వేణు, సంధ్య, స్వప్న, అంజలి, మీనా, జ్యోతి, సైదమ్మ, శాంతి ఉన్నారు.

హుజూర్‌నగర్ : దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకుని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, శీలం శ్రీను, మురళి, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, వీరస్వామి, సోమయ్య పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కమిటీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడారు. చిన్నవయస్సులో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, నందిగామ సైదులు, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, సరికొండ నాగరాజు, కోటి పాల్గొన్నారు.

కొక్కిరేణిలో..

దేశ స్వాతంత్య్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన భగత్‌సింగ్ ఆశయసాధనకు నేటి యువత కృషిచేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు చినసైదులు కోరారు. ఆదివారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం గ్రామ కార్యదర్శి మామిడి గురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాముళ్ల ప్రసాద్, యూత్ సభ్యులు వట్టెపు నరేష్, పిల్లి పృథ్వీ, విజయ్ పాల్గొన్నారు.

నడిగూడెం : దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు కృషిచేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్ కోరారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నడిగూడెం గ్రామ అధ్యక్షుడు అంజి, నాయకులు జమ్మి వేణు, వీరేందర్, త్రినేష్, రామయ్య, మనోహర్, వేణు, వినయ్, ప్రవీణ్, నాగరాజు, కొరట్ల వినయ్, శివరామ్, బొడ్డు సిద్దు, బాబు, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రసూల్‌మియా తదితరులున్నారు.

భగత్‌సింగ్ యువతకు ఆదర్శం

కోదాడ : బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు యువతకు ఆదర్శమని ప్రజాచైతన్య వేదిక అధ్యక్షుడు రాయపూడి చిన్ని అన్నారు. ఆదివారం వారి వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, హరికిషన్, రామనర్సయ్య, బడుగుల సైదులు, మస్తాన్, మూర్తి, రాఘవరెడ్డి, ఉదయగిరి, వేణు, అప్పిరెడ్డి, రవి, బాబు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

పట్టణంలోని ఖమ్మంక్రాస్ రోడ్డు సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేదరమెట్ట వెంకటేశ్వరరావు, ముత్యాలు, దాసరి శ్రీనివాస్, నవీన్, గోపి, ఏడుకొండలు, షేక్ జానీ, శేషయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అనంతరం గ్రామంలో కాగడాల ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, యువజన సంఘం నాయకులు సిరాపురపు శ్రీను, బాలేబోయిన మహేష్, కొండా శ్రీను, చిలువేరు అంజనేయులు, షేక్ రఫి, జానీ, మాదారపు లక్ష్మయ్య, చందు, సాయి పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషిచేయాలి

గరిడేపల్లి : భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంఎస్ భవన్‌లో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాకూబ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం, శ్రీనివాస్, సోమయ్య, రాయిరాల శ్రీనివాస్, మీసాల మట్టయ్య, మైబెల్లి, మట్టయ్య, భిక్షమయ్య, అరవింద్, కిరణ్, వెంకన్న, సతీష్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్, నాయకులు కుంకు తిరుపతయ్య, నీలి రాంమ్మూర్తి, వరలక్ష్మి, పాతూరి శ్రీనివాస్‌రావు, ఆఫీజ్, శ్రీను, ఏసు, సైదులు, అబ్బాస్ తదితరులున్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరంలో సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కోదాడ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


హుజూర్‌నగర్‌రూరల్ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



గరిడేపల్లి : మాట్లాడుతున్న నాయకులు


నడిగూడెంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలో నివాళులర్పిస్తున్న కిశోర్


మఠంపల్లిలో..


నేరేడుచర్ల : సీపీఎం కార్యాలయంలో..

సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మోతె : ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సిరికొండ గ్రామంలో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అసెంబ్లీ ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం పార్టీ నాయకులు అరటిపండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నందిగామ కృష్ణారెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గునగంటి నాగరాజుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది


పాలాభిషేకం చేస్తున్న మాదిగ దండోరా నాయకులు

గరిడేపల్లి : మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మాదిగ దండోరా యువ నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కీతవారిగూడెం ఎస్సీకాలనీలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ దండోరా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఊటుకూరి రాజు, అడ్వకేట్ మీసాల అంజయ్య, మీసాల మట్టయ్య, ధనమూర్తి, అంజయ్య, లెనిన్, సుభాని, సుందరయ్య, సాయి, రామకృష్ణ, వీరబాబు, సోమయ్య, వెంకయ్య, గురుస్వామి, కామేశ్వరమ్మ, నాగమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.